గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి

**మరియు**

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.బి.శివ శంకర రావు

ఎఫ్.సి.ఏ. సంఖ్య.67/2015.

**తీర్పు:**

( గౌరవ న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి గారిచే వెలువరించబడెను )

జడ్జి, ఫ్యామిలి కోర్టు, హైదరాబాద్ వారిచే ఓ.పి.సంఖ్య.659/2012లో తేదీ.06-08-2014నాడు జారీ చేయబడిన ఉత్తర్వు వలన వ్యధ చెందినందున, ఫ్యామిలి కోర్టు యాక్ట్ లోని విభాగము 19 క్రింద ఈ అప్పీలు దాఖలు చేయబడెను.

పైన చెప్పిన ఓపి, హిందూ వివాహచట్టములోని విభాగము 13 (1) (ఐఏ) మరియు 12 (1)(సి) క్రింద అతని వివాహము చెల్లనిదిగాను, లేక వివాహము రద్దు చేయాలని ప్రకటించకోరుతూ ప్రతివాది దాఖలు చేసెను. ప్రతివాది –భర్త కేసును వెనుకకు తీసికొనుటకు దాఖలు చేసిన మెమోఆధారముగా, అట్టి ఓపిని తేదీ.06-08-2014 నాటి వివాదాస్పద ఉత్తర్వు ద్వారా కొట్టివేసిరి.

అప్పీలుదారు-భార్య తరపు న్యాయవాది తన వాదనలో ప్రతివాది-భర్త ఓ.పి.ని 2012వ సంవత్సరములో అప్పీలుదారు-భర్తకు వ్యతిరేకముగా తీవ్రమైన ఆరోపణలతో దాఖలు చేసేనని పేర్కొనేను.అప్పీలుదారు-భార్య తరపున న్యాయవాది, తన వాదన కొనసాగిస్తూ, తేది.29-03-2014నాడు విడాకుల డిక్రీకి ఆమోదము తెలుపుతూ మెమో దాఖలు చేసిరనియూ, దానిలో ఆమె యొక్క హక్కులకు భంగము కలుగని రీతిలో, పరిష్కరించబడని మిగతా కేసులను కొనసాగించుటకు ఆటంక పర్చరాదని తెలిపెను. కానీ, అట్టి అంగీకార మెమోను, పట్టించుకోకుండా వివాదాస్పద ఉత్తర్వును జారీ చేసిరనియు, అందువలన అట్టి ఉత్తర్వు చట్టబద్ధమైనది కాదని వాదించెను. అప్పీలుదారు-భార్య తరపున అంగీకార మెమోను దాఖలు చేసిన దృష్ట్యా, ఆమెకు స్థిరమైన హక్కు వచ్చినందున ప్రతివాది-భర్త కేసును వెనక్కి తీసికొనుటకు,అనుమతినిచ్చుట ద్వారా, ఆమె యొక్క అట్టి హక్కును నిరాకరించలేదు.

ఈ కేసులో, ప్రతివాది-భర్త హిందూ వివాహ చట్టములోని విభాగము 13(1) (ఐఏ) మరియు 12(1) (సి) క్రింద ఓపిని దాఖలు చేసి, అతని వివాహము చెల్లదనియూ, లేక వివాహము రద్దు చేయబడినదని ప్రకటించకొరెను.అప్పీలుదారు-భర్త విడాకుల డిక్రీ మంజూరు కొరకు ఒక అంగీకార మెమోను దాఖలు

చేసినంత మాత్రాన, అది ఆమెకు విడాకుల డిక్రీ మంజూరు విషయంగా ఎలాంటి హక్కును తెచ్చిపెట్టదు. సివిల్ ప్రొసీజరులోని ఆర్డర్ XXIII నిబంధన (1) దృష్ట్యా, వాది సూట్ ను గాని, కొంత భాగమును గానీ వదలి వేసికొని అతడు/ఆమె యొక్క హక్కును సూట్ ప్రవేశపెట్టబడిన తరువాత, ఏ దశలోనైననూ త్యజించవచ్చును.అట్టి విషయము దృష్ట్యా, వివాదాస్పద ఉత్తర్వులో జోక్యము చేసుకొనుటకు ఎలాంటి కారణము మాకు కన్పించలేదు.

ఆ ప్రకారముగా, అప్పీలు కొట్టివేయబడెను.అయిననూ, ఒకవేళ అప్పీలుదారు–భార్య ఏదైనా ఉపశమనము కోరుకుంటే,ఆమె సరియైన దరఖాస్తును తగిన కోర్టులో దాఖలు చేసుకొనుటకు అవకాశము కలదని స్పష్ట పరచబడెను. మరియు అలాంటి దరఖాస్తును దాఖలు చేసినపుడు కక్షిదారుల ప్రవర్తన పరిగణించి, అట్టి దరఖాస్తును పరిశీలించెదరు.

ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లైతే అవి కూడా ముగించబడెను.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

...న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

...న్యాయమూర్తి డా. బి. శివ శంకర రావు

తేదీ.18.03.2015